...మిగతా ౨వ పేజీలో



సత్యనారాయణ

# కొత్త వీసీల నియామకం

- ఓయూకు సత్యనారాయణ
- తెలంగాణ వర్సిటీకి అక్బర్ అలీఖాన్
- అంబేద్కర్ యూనివర్సిటీకి డాక్టర్ పి ప్రకాశ్

- నేను పక్కా తెలంగాణవాదిని : అక్బర్ అలీఖాన్
- తెలంగాణ వనరులను ఉపయోగించుకునే విధంగా కోర్సులను ప్రవేశపెడతా
- ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు పెంపొందిస్తా
- యానంబైలు నుంచి ఉస్మానియాకు సత్యనారాయణ పయనం



అక్బర్ అలీఖాన్

6

# తెలంగాణ యూనివర్సిటీ వీసీగా అక్బర్ అలీఖాన్

- నేను పక్కా తెలంగాణ వాదిని
- తెలంగాణ వనరులను ఉప యోగించుకునే విధంగా కోర్సులను ప్రవేశపెడతా
- ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు పెంపొందిస్తా
- ఉన్నత విద్య నమోదును 15 నుంచి 70 శాతానికి తీసుకువస్తా



తెలంగాణ యూనివర్సిటీ నూతన వైస్‌చాన్స్‌లర్ ప్రొ. అక్బర్ అలీఖాన్

- 'టీ న్యూస్'తో ప్రొఫెసర్ మహ్మద్ అక్బర్ అలీఖాన్

తార్నాక, జూలై 15 (టీ న్యూస్): తెలంగాణ యూనివర్సిటీ రెండో వైస్ చాన్స్‌లర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సీనియర్ ప్రొఫెసర్ మహ్మద్ అక్బర్ అలీఖాన్ నియమితులయ్యారు. తాను పక్కా తెలంగాణవాదినని, తెలంగాణలో ఉన్న వనరులను ఉపయోగంలోకి తెచ్చి అభివృద్ధి సాధించేందుకు స్థానిక వనరులను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ యూనివర్సిటీ (టీయూ)లో కొత్త కోర్సులను ప్రవేశపెడతానని అక్బర్ అలీఖాన్ తెలిపారు. విద్యలో నాణ్యతా ప్రమాణాలకు తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని ఆయన పేర్కొన్నారు. 15 శాతంగా ఉన్న ప్రస్తుత ఉన్నత విద్య ఎన్‌రోల్‌మెంట్‌ను 70 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంటానని వెల్లడించారు. అలీఖాన్ టీయూ వీసీగా నియమితులైన అనంతరం 'టీ న్యూస్' ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. టీయూ క్యాంపస్‌తో పాటు పీజీ సెంటర్లలో అవసరమున్న టీచింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన హాస్టళ్ల నిర్మాణాన్ని చేపడతానని పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యవసాయం ఈ రెండింటికీ సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే తన లక్ష్యమని అన్నారు. పీజీ కోర్సుల్లో విద్యార్థులు తాము చదివే సబ్జెక్టుతోపాటు ఇతర సబ్జెక్టుల విజ్ఞానాన్ని కూడా పొందేందుకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్)ను ప్రవేశపెడతానని వివరించారు. తన ప్రతిభను గుర్తించి వీసీగా నియమించినందుకు రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలీఖాన్ టీయూ వీసీగా నియమితులయ్యారనే వార్త తెలియగానే విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

ప్రొఫెసర్ మహ్మద్ అక్బర్ అలీఖాన్ (56) కరీంనగర్ పట్టణానికి చెందినవారు. ఆయన విద్యార్హతలు ఎంకాం, ఎల్‌ఎల్‌బీ, ఎంఫిల్, పీహెచ్‌డీ. ప్రస్తుతం ఓయూలో కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. ఓయూ కామర్స్ అలుమ్ని అసోసియేషన్ చైర్మన్‌గా, దైరతుల్ మరిఫిల్ డైరెక్టర్‌గా కూడా సేవలందిస్తున్నారు. ఆయన పలు అంతర్జాతీయ సెమినార్లలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఆయన రాసిన పరిశోధనా వ్యాసాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. 2008లో ఇండియన్ కామర్స్ 'ఫెలో ఆఫ్ ది ఇయర్' అవార్డును పొందారు.